# బిఆర్ఎస్ క్యాడర్ పదిలమెంత?

## మైనంపల్లి రాజీనామాతో మల్కాజ్‌గిరిలో ఎవరెవరెటు

### ఈనెల 26న సోనియా, రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికకు రంగం సిద్ధం



హైదరాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త: ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. అధికార పార్టీ ఎమ్మెల్యే రాజీనామా చేయడం అరుదుగా జరిగే ఘటనగానే చెప్పుకోవచ్చు. బలమైన పార్టీని కాదని రాజీనామాను ప్రకటించడం దమ్ము ధైర్యం ఉన్నవారికి మాత్రమే సాధ్యం అవుతుంది. బిఆర్ఎస్ క్యాడర్‌లో ఆ పరిణామం షాక్‌కు గురి చేసింది. డైనమిక్ లీడర్‌ను వదులుకున్నామనే ఆవేదన కనపడుతోంది. మెదక్ టిక్కెట్ విషయంలో ప్రారంభమైన కుదుపు నేటి వరకు కొనసాగుతూనే ఉంది. మంత్రి హరీశ్‌రావు కారణంగానే టిక్కెట్ దక్కలేదనే ఆగ్రహంతో ఆయనపై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి బిఆర్ఎస్‌కు మైనంపల్లికి మధ్య గ్యాప్ ప్రారంభమైంది. తదనంతరం మంత్రిని వ్యక్తిగతంగా మాత్రమే విమర్శించానని పార్టీ లైన్ దాటలేదని మైనంపల్లి ప్రకటించినా ఫలితం లేకుండా పోయింది. పార్టీ అధిష్టానంలో ఆయనపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత వచ్చింది. మల్కాజిగిరి టిక్కెట్ ఆయనకు ప్రకటించినా అనంతరం జరిగిన పరిణామాలు సానుకూలంగా లేవనే సంకేతాలు ఆయనకు వచ్చాయి. ఎన్నికలు ముంగిట పార్టీ బిఫామ్ ఇవ్వకుండా అవమానపరిచే కంటే ముందుగానే రాజీనామా చేస్తే పరువు దక్కుతుందనే ఆలోచనే రాజీనామాగా తెలుస్తోంది. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పని చేసిన అనుభవం ఆయనది. ఒకసారి మల్కాజిగిరి పార్లమెంటుకు పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచారు. ముక్కుసూటి తనం కారణంగా కొన్ని సందర్భాలులో ఇబ్బందులు పడ్డారు. పార్టీ పెద్దలను సైతం డోన్ట్ కేర్ అనే పంథాలో నడిచారనే అపవాదు ఆయనపై ఉంది. ఇటీవల ఓ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా ఇందులో ఇదే విషయం ప్రధానంగా ఉంది. సీఎం అయినా కెటిఆర్ అయినా ఎవరికి భయపడను అన్నట్లు ఆడియోలో వినపడింది. ఇదిలా ఉండగా ప్రజా సమస్యలు పరిష్కారంలో ఆయన దూకుడు గతంలో ఏ ఎమ్మెల్యేలోనూ చూడలేదన్నది నియోజకవర్గం ప్రజలు చెబుతున్న మాట. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులతో నేరుగా మాట్లాడడం ద్వారా పెద్ద ఎత్తున నిధులు రాబట్టగలిగారు. దీర్ఘకాలికంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించారు. అన్ని వర్గాలు ప్రజలుతో పాటుగా యువతలో ఆయనకు మంచి క్రేజ్ ఉంది. బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే మైనంపల్లి కచ్చితంగా మంత్రి అవుత రానే టాక్ ఇక్కడ ఉంది. రాజకీయ పరిణా మాలు నేపథ్యంలో పార్టీకి ఆయన రాజీనామా చేయడం చర్చాంశనీయమనే చెప్పాలి.

మైనంపల్లి రాజకీయ ప్రస్థానం: ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రాజకీయ ప్రస్తానం 2008లో ప్రారంభమైంది. ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి తరుపున రామాయంపేట్ నియోజకవర్గం నుంచి మైనంపల్లి సతీమణి వాణి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో జరిగిన ఎన్నికలలో మెదక్ నుంచి మైనంపల్లి స్వయంగా పోటీ చేసి విజయం సాధించారు. 2014లో అప్పటి టిఆర్ఎస్ పార్టీ నుంచి మల్కాజిగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచారు. 2017లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018లో మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన ఆయన 74వేలు ఓట్లు మెజారిటీతో గెలుపొందడం విశేషం. మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పి.జనార్ధన్ రెడ్డికి అప్పట్లో మైనంపల్లి సన్నిహితంగా ఉండేవారు. తదనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి అంచెంచలుగా ఎదిగారు. మెదక్ జిల్లాలో రాజకీయంగా బలపడ్డారు. తెలంగాణా రాష్ట్ర ఉద్యమ సమయంలో టిడిపికి అండగా ఉన్నారు. అనంతరం మల్కాజిగిరి నియోజకవర్గంపై దృష్టి సారించారు. టిడిపి నుంచి టిక్కెట్ ఆశించి బంగ పడిన ఆయన 2010లో పార్టీ నుంచి బయటకి వచ్చారు. బిఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్సీగా పని చేసిన అనంతరం 2018లో మల్కాజిగిరి టిక్కెట్‌ను దక్కించుకుని భారీ విజయాన్ని నమోదు చేశారు. పార్టీ అధిష్టానంతో ఆయన సన్నిహితంగా మెలిగారు. సీఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవితలుతో మైనంపల్లికి మంచి సంబంధాలు కొనసాగాయి. కొడుకు టిక్కెట్ విషయంలలో ఆయన చేసిన కామెంట్లు పార్టీకి దూరం చేశాయి.

నగరంలో నిమజ్జనం సందడి మొదలైంది. నగరమంతా వేలాది వినాయకుల ప్రతిమలు నిమజ్జనాలు అవుతున్నాయి. నగరంలోని నలు మూలాల నుండి ఎక్కువగా హుస్సేన్‌సాగర్‌లోనే వినాయకులను నిమజ్జనం చేస్తారు. ఖైరతాబాద్ మహా గణపతి పదకొండో రోజు గురువారం నిమజ్జనం చేస్తారు. ఆరోజుతో నగరమంతా నిమజ్జనాలు పూర్తైనట్టు భావిస్తారు. ఎక్కడో అక్కడక్కడ కొన్ని వినాయకు లను మినహాయిస్తే.. ఖైరతాబాద్ వినాయకుని నిమజ్జనంతో నిమజ్జనాలు ముగిసినట్టే..



# హైదరాబాద్ వార్త




## మోసగించిన మహేంద్రకుమార్‌పై చర్యలు తీసుకోవాలి

### డబ్బులు తమకు ఇవ్వాలంటూ బాధితుల ఆందోళన

హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త: ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేసి తమను మోసగించిన మహేంద్రకుమార్ అగర్వాల్‌పై చర్యలు తీసుకోవడంతోపాటు తమకు న్యాయం చేయూలని బాధితులు ఆందోళన చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 4గ్రీన్‌వ్యాలీలో ఉన్న దిఅడ్రస్ అపార్ట్‌వమెంట్‌లో నివాసం ఉండే మహేంద్రకుమార్ అగర్వాల్ నివాసం ముందు శనివారం బైఠాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో ఓట్రాన్స్‌పోర్టు కంపెనీకిఅధినేతగా మహేంద్రకుమార్ అగర్వాల్ తమ వద్ద మహేంద్ర ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేశారని.. తమ డబ్బులతో పెట్టుబడులు పెట్టి మంచి లాభాలు ఇస్తామని మభ్య పెట్టి మోసగించారన్నారు. అడబ్బులు అడుగుతున్న ప్రతిసారి దాటవేస్తూ వస్తున్నాడని సుమూరు వందమంది వద్దనుంచి 133 కోట్ల రూపాయల వరకు ఆయన వసూలు చేసినట్లు వారు ఆరోపించారు. పలుమార్లకు చర్చలకు పిలిచి చెక్కులు కూడా ఇచ్చాడని ఆయా అకౌంట్లలో డబ్బులు లేకపోవడంతో అవి భౌన్స్ అయ్యాయని వాపోయారు. ఈఘటనపై బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధితులు సందీప్‌షా, రాజేష్‌కుమార్ తివారి తెలిపారు. తమకు న్యాయం చేసేవరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## 27న 3,4 విడత డబుల్‌బెడ్‌రూం లబ్దిదారుల ఎంపికకు డ్రా

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

### ఏర్పాట్లపై కలెక్టర్, జిహెచ్‌ఎంసి కమిషనర్‌తో కలిసి సమీక్ష



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాత వార్త: డబుల్‌బెడ్ రూం ఇండ్ల పంపిణీలో భాగంగా లబ్దిదారుల ఎంపిక కోసం ఈనెల 27వ తేదీన హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ర్యాండమైజేషన్ పద్దతిలో ఆన్‌లైన్‌డ్రా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. శనివారం జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే 2విడతలలో ఎలాంటి విమర్శలకు తావులేకుండా ఎంతో పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేసి 24,900ఇండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మొదటి,రెండో విడతలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక కోసం అధికారులు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో ఎన్‌ఐసి రూపొందించి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ర్యాండోమైజేషన్ పద్దతిలో ఆన్‌లైన్ డ్రా నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈనెల 27వ తేదీన నిర్వహించే ఆన్‌లైన్ డ్రాలో 3,4 విడదతలకు సంబంధించి 21వేలమంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని ,వారిలో అక్టోబర్ 2న 10,500 మందికి, అక్టోబర్ 5న మరో 10, 500మందికి చొప్పున పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, పార్టీలకు అతీతంగా లబ్దిదారులను గుర్తించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

## సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంటును ఆదా చేసుకోవచ్చు

### బండ్లగూడ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



బండ్లగూడ కార్పోరేషన్‌లో 100.కిలో వాట్ల సామర్థ్యమున్న రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో కరెంటు ఆదా చేసుకోవచ్చని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని గిరిధరి అపార్టుమెంట్ వద్ద 100.కిలో వాట్ల సామర్థ్యమున్న రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్‌ను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సోలార్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తుందని, సబ్సిడీని కూడా ఇస్తుందని తెలిపారు. ఈ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం వలన మనం ఇంట్లో వాడే కరెంటు ఆదా అవ్వడంతో పాటు మిగులు కరెంటును రాష్ట్ర ప్రభుత్వంకు అమ్ముకునే వెసలు బాటు కూడా ఉందన్నారు. ఆసక్తి ఉన్న వారు విద్యుత్ శాఖ అధికారులను కలిస్తే పూర్తి వివరాలు వెల్లడిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్ ముదిరాజ్, కార్పోరేటర్లు అస్లాం, సాగర్‌గౌడ్, సీనియర్ నేత సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గణపతి హోమం

**సంజీవరెడ్డి నగర్..** వేంకటేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఎస్ఆర్ నగర్‌లో వెలసిన గణనాథుడి వద్ద కమిటీ అధ్యక్షులు కూతురు నరసింహా, వరుణ్ యాదవ్, రాహుల్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం, సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమీర్‌పేట్ డివిజన్ మాజీ కార్పోరేటర్ నామన శేషకుమారి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బల్కంపేట వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారు అశోక్‌యాదవ్, అమీర్‌పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, వెంకటేశ్వరస్వామి టెంపుల్ చైర్మన్ బొడ్డు కుమార్‌గౌడ్, ఈవో నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మర్రి వర్సెస్ చింతల?

## మల్కాజిగిరికి దీటైన అభ్యర్థి కోసం కారు కసరత్తు

### మల్కాజిగిరి రేసులో మంత్రి అల్లుడు, మాజీ ఎమ్మెల్యే కోడలు



మర్రి రాజశేఖర్ రెడ్డి



చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, సెప్టెంబరు 23 ప్రభాతవవార్త: బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే మైనంపల్లి రాజీనామా చేయడంతో మల్కాజిగిరి నుంచి ఎవరు బరీలో నిలవనున్నారనే దానిపై సర్వత్రా ఆసక్తిగా మారింది. కొడుకు టిక్కెట్ విషయంలో పార్టీని విబేధించిన ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. మల్కాజిగిరి నియోజకవర్గం నుంచే ఆయన పోటీలో ఉంటారని స్పష్టం అవుతోంది. కాంగ్రెస్‌లో చేరితే విజయ వకాశాలపై సర్వే చేయించుకోగా సానుకూల ఫలితాలు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి పోటీలో నిలిచే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి బలమైన అభ్యర్థిగా నందికంటి శ్రీధర్ ఉన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఆయన అనుచరుడు. కష్టాలులో ఆయన రేవంత్‌కు అండగా నిలిచారు. అటువంటి వ్యక్తిని కాదని కాంగ్రెస్ టిక్కెట్‌ను మైనంపల్లికి కేటాయిస్తుండా అనేది కూడా కీలకమనే చెప్పాలి. బిఆర్ఎస్ నుంచి ప్రధానంగా ఇద్దరు పేర్లు వినిపిస్తున్నాయి. మంత్రి మల్లారెడ్డి అల్లుడు మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి కోడలు అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిలు రేసులో ఉన్నారు. ఇరువురు మెదక్ టిక్కెట్ విషయంలో మైనంపల్లి ఉదంతం ప్రారంభమైనప్పటి నుంచి ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే పార్టీ అధిష్టానం మధ్య పూడ్చలేని దూరం పెరిగిన నేపథ్యంలో తమకు ఉన్న మార్గాలలో టిక్కెట్ కోసం వీరు ప్రయత్నాలు చేశారు. మైనంపల్లి దూకుడును తట్టుకుని నిలబడాలంటే ఆర్థిక, అంగ బలం కచ్చితంగా ఉండాలి. ఏ విషయంలో అయినా డేరింగ్‌గా ముందుకు సాగే గుణం ఎమ్మెల్యేకు ప్లస్ కాగా ప్రస్తుతం ఆదే మైనస్‌గా మారింది. కాంగ్రెస్ నుంచి పోటీలో నిలవడానికి ఆయన అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. పోయిన చోటే వెతుక్కోవాలనే పట్టుదల ఆయనలో కనపడుతోంది. రాజీనామా లేఖలో కూడా అధిష్ఠానం తీరును ప్రశ్నించిన ఆయన కొంత మంది చేతులలో పార్టీ బందీగా మారిందని పేర్కొన్నారు. వాస్తవాలను గ్రహించే స్థితి లేదని ఎద్దేవా చేశారు. పార్టీకి రాజీనామాతో పాటుగా మల్కాజిగిరి టిక్కెట్ తనకు అవసరం లేదని ఖరాకండిగా స్పష్టం చేశారు. మైనంపల్లి ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్ పడడంతో మల్కాజిగిరికి ధీటైన అభ్యర్థి ఎంపికపై బిఆర్ఎస్ దృష్టి సారించింది. ఇద్దరు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నా మర్రి రాజశేఖర్ రెడ్డికి సానుకూల సంకేతాలు ఉన్నాయన్నది విస్పష్టం. అంగ బలం, ఆర్థిక బలం ఆయనకు మెండుగా ఉన్నాయి. మంత్రి మల్లారెడ్డికి అల్లుడు కావడం, మల్కాజిగిరి పార్లమెంట్‌కు పోటీ చేసిన అనుభవం మర్రికి ప్లస్ పాయింట్ అనే చెప్పాలి. ఎంపీగా పోటీ చేసి ఓడిపోయినా ప్రజలులో ఆయన ఉన్నారు. ఇక కళాశాలలు, పాఠశాలలు నిర్వహణతో పాటుగా అరుంధతీ ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్యాన్ని అందిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఒక విధంగా చెప్పాలంటే మల్కాజిగిరి నుంచి ఆయనే బరీలో ఉంటారని తెలుస్తోంది. ఇప్పటికే పలువురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు, క్యాడర్ మర్రితో టచ్‌లోనే ఉన్నారు. రెండు టిక్కెట్లు విషయంలో మైనంపల్లిని అధిష్టానం పక్కన పెట్టింది. మర్రికి కేటాయిస్తే ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీపై ఒంటి కాలుతో లేచే అవకాశం ఉంది. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే టిక్కెట్ అన్న వారు మర్రి రాజశేఖర్ రెడ్డికి ఎలా ఇచ్చారని ఆయన కచ్చితంగా ప్రశ్నిస్తారు. మంత్రి మల్లారెడ్డి కుటుంబానికి చెందిన వాడిగా మర్రిని ఆయన వేలు ఎత్తి చూపే అవకాశం కల్పించినట్లు అవుతుంది.

ఇది ఒక్కటే మర్రి రాజశేఖర్ రెడ్డికి మైనస్‌గా ఉంటుంది. ఇదిలా ఉండగా తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధిష్టాన్ని కోరడం జరిగింది. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చింతల కనకారెడ్డి సేవలను గుర్తించాలని ఆమె కోరుతున్నారు. 2018లో తమకు దక్కాల్సిన టిక్కెట్ మైనంపల్లికి ఇచ్చారని ప్రస్తుతం అవకాశం కల్పించాలని కోరుతున్నారు. టిక్కెట్ లభిస్తే బలమైన సమాజికవ వర్గం ఏకతాటిపై చింతల కుటుంబానికి అండగా నిలవడానికి ఇప్పటికే నిర్ణయించారు. అన్ని వర్గాలు ప్రజలులో కనకారెడ్డిపై ఉన్న ప్రేమాభిమానాలు వీరికి కలిసి వచ్చే అంశమనే చెప్పాలి. టిక్కెట్ రేసులో మర్రి గెలుస్తారా లేక చింతల అనేది వేచి చూడాల్సిందే.

## మహేంద్రహిల్స్‌లో ఆక్రమణకు గురౌతున్న ప్రభుత్వ స్థలం

### క్రిస్టియన్ భవనానికి కెటాయించిన స్థలాన్ని వదల కుండా కబ్జా చేస్తున్న భూ ఆక్రమణ దారులు

### అడ్డుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు




మహేంద్రహిల్స్‌లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి చదను చేస్తున్న దృశ్యం, చిత్రంలో సిఎం కేసిఆర్ శిలాపలకం

కంటోన్మెంట్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మంత్రులు, ఎమ్మెల్యేలు వివిధ రాజకీయా పార్టీలకు చెందిన ప్రముఖులు, వివిధ విభాగాలకు చెందిన ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఎన్నికల వ్యవహారంపై తలమునకలౌతున్న తరుణంలో ప్రభుత్వ ఖాళీ స్థలాలను కబ్జా చేసుకోవడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నా విషయం వెలుగులోకి వచ్చింది. మారేడ్‌పల్లి మండలం మహేంద్రహిల్స్‌లోని సర్వే నెం 844బై 1లో ఉన్న 14 ఎకరాల ఖాళీ స్థలాన్నీ ఇటీవల తెలంగాణ రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్‌కు కెటాయించింది. ఆ స్థలంలోని కొంత భాగాన్ని క్రిస్టియన్ భవనాన్ని నిర్మించేందుకు ముఖ్య మంత్రి కేసిఆర్ 2014 డిసెంబర్ 23వ తేదీన శంకుస్థాపన చేశారు. అయితే ఆస్థలం తమదని కొందరు భూ కబ్జాదారులు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి కోర్టులో ఫిటీషియన్ దాఖలు చేయడంతో క్రిస్టియన్‌భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అదే విధంగా దాని పక్కనే నిర్మించిన బిసీ సంక్షేమ హాస్టల్ భవనం కూడా ఆక్రమణకు గురైంది. ఈ వ్యవహారం ఇలా కొనసాగుతుండగా శనివారం కొందరు భూ ఆక్రమణ దారులు సిఎం కేసిఆర్ శంకుస్థాపన చేసిన క్రిస్టియన్ భవనం శిలాపలకం వద్ద నుంచి జెసిబి సహాయంతో చదును చేశారు. విషయం మారేడ్‌పల్లి తహాశీల్దార్ పద్మసుందరి చదును చేస్తున్న పనులను నిలిపి వేసి భూఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌లకు పకడ్బందీ ఏర్పాట్లు : సిపి డిఎస్ చౌహాన్



ఉప్పల్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియంలో జరిగే వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్ ఏర్పాట్లపై శనివారం రాచకొండ సిపి డిఎస్ చౌహాన్, పోలీసులు, బిసిసిఐ, హెచ్‌సిఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా జరిగిన కార్యక్రమంలో డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ ప్రపంచకప్ క్రికెట్ పోటీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని, ఈ మ్యాచ్‌లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మ్యాచ్ జరిగే సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేడి యం పర్యవేక్షకుడు, రిటైర్ట్ డిజిపి దుర్గాప్రసాద్, డిసిపి అభిషేక్ మహంతి, ఎస్ఓటి డిసిపి గిరిధర్, డిసిపి రోడ్ సేఫ్టీ శ్రీలాలు, ఎసిపి పి.నరేష్‌రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్‌రావు, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.గోవిందరెడ్డి, పలువురు పోలీసు అధికారులు, బుక్‌మైషో ప్రతినిధులు పాల్గొన్నారు.




వృద్ధుల చేయూత సంస్థ క్షేత్ర ఫౌండేషన్, స్వచ్ఛంద సేవాసంస్థ డెమెన్షియా ఇండియా అలయెన్స్, హెరిటేజ్ ఫౌండేషన్ హైదరాబాద్, రీజనల్ రిసోర్స్ ట్రైనింగ్ అండర్ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎన్‌పవర్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో జరిగిన అవేర్‌నెస్ వాక్‌లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

# టికెట్ టెన్షన్!

### హస్తం ఆశావహుల్లో ఆందోళన


### ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు

### ముగ్గురు పేర్లు ఫైనల్ చేసిన కమిటీ

### షార్ట్ లిస్ట్ చేసి ఢిల్లీకి పంపిన స్క్రీనింగ్ కమిటీ

### ఈ నెలాఖరులో తొలి జాబితా విడుదలకు ఏర్పాట్లు

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులకు టికెట్ టెన్షన్ పట్టుకుంది. గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. అభ్యర్థుల ఎంపికపై స్పీడు పెంచిన హస్తం పార్టీ..గెలుపు గుర్రాల వేటలో పడింది. దీనికోసం ఢిల్లీ వేదికగా వడపోత ప్రారంభించింది. ఇప్పటికే 70 స్థానాల్లో అభ్యర్థులపై కసరత్తు కొలిక్కి వచ్చింది. ఇప్పుడు మిగతా స్థానాలపై స్క్రీనింగ్ మొదలుపెట్టింది. ఫైనల్ చేసిన జాబితాను అధిష్టానానికి నివేదించింది స్క్రీనింగ్ కమిటీ. జాబితాను పరిశీలించి కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఫైనల్ లిస్ట్ విడుదల చేయనుంది. మిగతా స్థానాలపై స్క్రీనింగ్ కమిటీ మరోసారి సమావేశం కానుంది. ఢిల్లీలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం నేపథ్యంలో ఆశావాహులు ఢిల్లీకి క్యూకట్టారు. అధిష్టానం పెద్దల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ టికెట్ కోసం సంప్రదింపులు జరుపుతున్నారు.**



హైదరాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త: గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో పాతబస్తీ మినహా ఇతర సెగ్మెంట్ల నుంచి దరఖాస్తులు దండిగా వచ్చాయి. దీంతో స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను షార్ట్ లిస్ట్ చేసిన ఢిల్లీకి జాబితా పంపించింది. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసింది. అయితే జాబితాను ఈనెలాఖరులో విడుదల చేయడానికి సన్నద్ధం అవుతుంది. జాబితా విడుదలకు సమయం దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్ అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. కాంగ్రెస్ పార్టీకి నిన్నటిదాకా అభ్యర్థులు కరువు అనుకున్న పరిస్థితుల్లో తాజాగా అభ్యర్థుల తాకిడి పెరిగింది. తుక్కుగూడ కాంగ్రెస్ బహిరంగ సభ తర్వాత కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఒకరిద్దరు నడుమనే అంతంత మాత్రంగా పోటీ ఉండగా తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అభ్యర్తుఈలు సంఖ్య పెరగడంతో పాటు టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల షార్ట్ లిస్ట్ ఢిల్లీకి చేరడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఢిల్లీకి చేరిన జాబితాను వడపోసి ఈ నెల చివరలో జాబితా విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. మొదటి విడత జాబితాలో ముషీరాబాద్, ఎల్‌బినగర్,ఇబ్రహీంపట్నం, నాంపల్లి,జూబ్లిహిల్స్ నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థులను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, ఎల్‌బినగర్ నుంచి మధుయాస్కీ గౌడ్, ఇబ్రహీంపట్నం నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, నాంపల్లి నుంచి ఫిరోజ ఖాన్, జూబ్లీహిల్స్ నుండి అజారుద్దీన్ పేర్లు ఖరారు అవకాశాలున్నాయి. మల్కాజిగిరి టికెట్‌ను త్వరలో కాంగ్రెస్‌లోకి రానున్న మైనంపల్లి హనుమంతరావుకు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అంబర్‌పేట టికెట్ కోసం ఆర్.లక్ష్మణ్‌యాదవ్, నూతి శ్రీకాంత్‌గౌడ్‌లు పోటీ పడుతున్నారు. ఆర్ లక్ష్మణ్‌యాదవ్‌కు మాజీ ఎంపి వి.హనుమంతరావు వంతపాడుతుండగా, నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు కొందరు సీనియర్ నాయకులు మద్దతు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతానికి ఈ నియోజకవర్గాన్ని పక్కనపెట్టినట్లు సమాచారం. మహేశ్వరం టికెట్‌ను బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డికి ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. లేనిపక్షంలో చల్ల నర్సింహారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డిలలో ఒకరికి అవకాశం ఉంది. ఉప్పల్ నుంచి పరమేశ్వర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ నుంచి కొలను హనుమంతరెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డి, రాజేంద్రనగర్ నుంచి జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, కస్తూరి నరేందర్, శేరిలింగంపల్లి నుంచి జెరిపేటి జయపాల్, సత్యనారాయణ, ఎం.రఘునాథ్ యాదవ్, మలక్‌పేట నుంచి సంగిరెడ్డి, చెకోలేకర్ శ్రీనివాస్, ఖైరతాబాద్ నుంచి రోహిణ్‌రెడ్డి, విజయారెడ్డి, సనత్‌నగర్ నుంచి మర్రి ఆదిత్యారెడ్డి, కోట నీలిమ, డాక్టర్ రవీందర్‌గౌడ్, సికింద్రాబాద్ నుండి నాగులూరి సాయిబాబా, ఆదం సంతోష్‌కుమార్, నోముల ప్రకాశ్‌గౌడ్, కూకట్‌పల్లి నుంచి గొట్టిముక్కల పద్మారావు, సత్యం శ్రీరంగం, కంటోన్మెంట్ నుంచి సర్వే సత్యనారాయణ, పిడమర్తి రవి, జీవకన్‌లు టికెట్లు ఆశిస్తున్నవారిలో ఉన్నారు. ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలి అన్న నిర్ణయంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ ప్రాతిపదికన టికెట్లను కేటాయిస్తారన్న అంశం సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది. సర్వేల ఆధారంగా అయితే చాలా మంది సీనియర్లకు అవకాశం దక్కకపోవచ్చు అని పార్టీ శ్రేణులు అంటున్నాయి. పైరవీల ద్వారా అయితే పలువురు సీనియర్లు, ముఖ్యమైన నాయకులకు టికెట్లు వచ్చే అవకాశం ఉంది. కానీ గెలవడం, సాధ్యం కాదు అని అంటున్నారు. మొత్తం గ్రేటర్ వ్యాప్తంగ కాంగ్రెస్ పార్టీ జాబితా కోసం ఆ పార్టీ శ్రేణులే కాకుండా ఇతర పార్టీల వారు, రాజకీయ నిపుణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జాబితా విడుదలకు సమయం దగ్గర పడుతుండడంతో టికెట్ వస్తుందో రాదోననే ఆందోళన మొదలైంది. అయితే టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు ఎన్నికల సమయంలో సహకరిస్తారా? లేదా? అనే ఆందోళన సైతం నెలకొన్నది.

## గణనాథులకు ఎమ్మెల్యే మైనంపల్లి పూజలు



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజిగిరి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకోవడంతోపాటు రామచంద్ర ఎన్‌క్లేవ్‌లోని వినాయక మండపంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కార్పొరేటర్‌తో కలిసి పూజలు నిర్వహించారు. అదే విధంగా మంజు శంకర అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈస్ట్ ఆనంద్‌భాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో రూ. 30 లక్షలతో పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివి జన్‌లో అని న్న మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. డివిజన్ ప్రజల సంక్షేమమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, సత్యమూర్తి, జీఎస్‌వి సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్, డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ సంపత్, స్థానిక నేతలు బ్రహ్మయ్య, రాము, సచిన్, కిషోర్, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణపతికి కార్తీక్‌రెడ్డి పూజలు



ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ కార్తీక్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ బాలాపూర్ గణేషుడిని బిఆర్ఎస్ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, యువనేత పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుడు వాడాల కోటేశ్వర శర్మ ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేయించారు. పూజల తర్వాత ఉత్సవ సమితి సభ్యులు కార్తీక్‌రెడ్డిని శాలువాతో సన్మానించి ప్రత్యేక లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండోజు రఘునందనచారి, వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మని గిరీష్, టేకుల శశిధర్‌రెడ్డి, సంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కళ్లెం విష్ణువర్ధన్ రెడ్డి, అరవింద్‌గౌడ్, బొర్ర మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో మండపాలవద్ద రజితరెడ్డి పూజలు



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి దంపతులు

**ఉప్పల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద శనివారం కార్పొరేటర్ మందముల్ల రజితపరమేశ్వర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఉప్పల్ స్వరూప్‌నగర్, శేషసాయికాలనీ, డ్రీమ్ వ్యాలీ, సిల్వర్ వోక్స్ అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ చవితి వేడుకలకు ప్రభుత్వంనుంచి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో స్థానిక నేతలు కృష్ణామాచారి, మల్లేష్, సంతోష్, సురేందర్, శ్రీనివాస్‌గౌడ్, అంబటి ప్రభాకర్, నర్సయ్య, వెంకటేశ్వర్‌రావు, సురేష్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలకు భారీ బందోబస్తు : ఇన్‌స్పెక్టర్



పూజలు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి, వినోద్‌కుమార్, బాలకృష్ణయాదవ్

**మలక్‌పేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేట పల్టాన్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడివద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, నమ్మవద్దని, అనుమానాస్పద వ్యక్తులు, అపరిచిత వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణయాదవ్, వంజరి వినోద్‌కుమార్, మహేష్‌కుమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : మల్‌రెడ్డి



రంగారెడ్డికి ప్రసాదాలు అందజేస్తున్న లక్ష్మినారాయణ, లక్ష్మణ్ తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూసారాంబాగ్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడివద్దకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలన్నారు. అనంతరం నిర్వాహకులు రంగారెడ్డిని ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేసారు. అనంతరం అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఊరె లక్ష్మణ్‌లు మాట్లాడుతూ 52 రకాల డ్రై ఫ్రూట్స్‌తో ప్రసాద వితర కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. రజతోత్సవాలను పురస్కరించుకుని పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 24వ తేదీన ఏకాదశ వర్ణ కోటి పుష్పార్చన నిర్వహిస్తున్నామని భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు పొద్దుటూరి ప్రవీణ్, సభ్యులు పాల మధుసూదన్, రాముని రామనాథం, నరేష్‌కుమార్ గోయల్, ఆమెటి శ్రీనివాస్, పద్మల శంకర్, మొట్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే అవకాశం కల్పించాలి : మల్కాజిగిరి బిఆర్ఎస్ నాయకులు

**మల్కాజిగిరి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గ అసెంబ్లీ టికెట్‌ను స్థానికులకే ఇవ్వాలని మల్కాజిగిరి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, ఆర్.జితేందర్‌రెడ్డిలు పార్టీ అదిష్టానాన్ని కోరారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేయడంతో శనివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలో పార్టీ నాయకులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మల్కాజిగిరి సర్కిల్ జనాబా దాదాపు 3లక్షల 25వేల వరకు ఉంటుందని, అల్వాల్ జానాభా లక్షపైన ఉంటుందని, అల్వాల్ నుండి రెండు మార్లు అవకాశం ఇచ్చారని మల్కాజిగిరి సర్కిల్ ఉద్యమకారులు, పార్టీ నాయకులకు అవకాశం కల్పించినట్లైతే పార్టీ విజయం సాధించేలా కృషి చేస్తామని పలువురు పేర్కొన్నారు. ఉద్యమ కాలం నుండి ఇక్కడ పని చేస్తున్న నాయకులు ఉన్నారని, బద్దం పరుశురాం రెడ్డి, ఆర్‌జితేందర్‌రెడ్డిలకు అవకాశం కల్పిస్తే విజయం తధ్యమని ఇద్దరిలో ఎవరికి టికెట్ కేటాయించిన తాము సమిష్టిగా పని చేసి గెలిపించుకుంటామని అధిష్టానాన్ని కోరారు. అనంతరం పరుశురాం రెడ్డి, జితేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ... పార్టీ అధిష్టానం స్థానికులకు ఇచ్చే విధంగా కృషి చేయాలని, ఇంతకాలంగా పార్టీ కోసం పని చేస్తూ వస్తున్నామని పార్టీ గుర్తించి అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ఉద్యమకారుడు ఎం.డి.ఖలీల్ అధ్యక్షతన వ్యహించారు. ఈ కార్యక్రమంలో జేఏసి వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు సిద్ది రాములు, శేఖర్ గౌడ్, బాగ్యనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు కుట్టు మిషన్ల వితరణ



కుట్టుమిషన్ అందజేస్తున్న కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** డివిజన్ సమస్యలు పరిష్కరించడంతో పాటు నిరుపేదలకు ఆండగా నిలుస్తామని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ అయ్యప్ప కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన యామని రాధమ్మ అనే మహిళకు శనివారం కార్పొరేటర్ కుట్టుమిషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాధమ్మకుటుంబం ఆర్థికంగా బలపడేందుకు కుట్టుమిషన్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళామోర్చా అధ్యక్షురాలు గజం రాజ్యలక్ష్మి, ప్రధానకార్యదర్శి సరితగౌడ్, డబ్బు రాజు, ప్రభాకర్, విజయ్‌కుమార్, వినయ్‌కుమార్, అయ్యప్పకాలనీ అధ్యక్షులు నరసింహచారి, సతీష్ పాల్గొన్నారు.

## వైశ్య గర్జన విజయవంతం చేయాలి: కాచం

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ స్టేడియంలో అక్టోబర్ 1న నిర్వహించే వైశ్యగర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర మహాసభ కార్యదర్శి, వికాస వేదిక ఛైర్మన్, వైశ్యగర్జన నిర్వాహకులు కాచం సత్యనారాయణ గుప్త పేర్కొన్నారు. వైశ్యగర్జన సభకు హాజరు కావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణకు శనివారం కాచం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి నేషనల్ అధ్యక్షుడు ప్రేమ్‌గాంధీ, డాక్టర్ మొగుళ్ల పల్లి ఉపేందర్‌గుప్త, ఈశ్వరయ్య, దయాకర్, రమేష్ పాల్గొన్నారు.

## చేపల పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధి: స్వప్న



చెరువులో చేపలను వదులుతున్న ఛైర్‌పర్సన్ స్వప్న తదితరులు

**హయత్‌నగర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామంలోని పోచమ్మ చెరువులో శనివారం ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న, కౌన్సిలర్ మోతెమణెమ్మ రామలింగం చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మత్స్యకారులు చేపలను పెంచుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. చెరువును కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తలారి వీరస్వామి, గూడెపు శ్రీనివాస్‌గౌడ్, సురేష్, నగేష్, అరవింద్, శరత్ పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమానికి వెళ్తున్న టిడిపి నేతల అరెస్టు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** నారా చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం మహేశ్వరంలోని ఎన్టీఆర్, అంబేద్కర్‌విగ్రహాల వద్ద ధర్నా చేయడానికి వెళ్తున్న మహేశ్వరం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి ఎడ్ల మల్లేష్ ముదిరాజ్‌తో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమానికి వెళ్తున్న వారందరినీ అదుపులోకి తీసుకొని మీర్‌పేట్ పిఎస్‌కు తరలించారు. కాగా టిడిపి నేతల అరెస్టులను జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు, కొమ్మిడి వెంకట్‌రెడ్డి, పొలంపల్లి అశోక్, మ్యాడం రామేశ్వర్‌రావు, ఐలయ్య యాదవ్, శ్రీపతి సతీష్, భూపాల్‌రెడ్డి తదతరులు ఖండించి స్టేషన్‌కు వచ్చి నిరసన తెలిపారు.

## రోడ్డు తవ్వారు - నిర్మాణం మరిచారు

### 20 రోజులుగా కాలనీ ప్రజల పరేషాన్



రోడ్డు తవ్వి వదిలేసిన దృశ్యాలు

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** నూతనరోడ్డు నిర్మాణంకోసం ఉన్న రోడ్డున తవ్వి నిర్మాణం పనులను పక్కన పెట్టారు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా గత 20రోజులుగా స్థానిక కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. సరూర్‌నగర్ డివిజన్ విజయపురికాలనీ రోడ్‌నెంబర్ 1, రోడ్ నెంబర్ 3లో సుమారు రూ.31 లక్షలతో సీసీరోడ్ నిర్మాణంకోసం నెల రోజులక్రితం మంత్రి సబితాఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు త్వరగా చేయాలని మంత్రి ఆదేశాలు కూడా జారీ చేశారు. అయితే కాంట్రాక్టర్ 20 రోజుల క్రితం ఉన్న రోడ్ తవ్వి కొత్త రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకుండా పనులను గాలికి వదిలేసాడని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈరోడ్డు గుండా ప్రయాణించే కాలనీ వాసులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలకు ఇబ్బంది జరగకుండా ఇబ్బంది కలగకుండా సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ అరుణ స్పందించి త్వరగా సీసీ రోడ్ల నిర్మాణం పనులు పూర్తి చేయాలని విజయపురి కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పున్న గణేష్‌నేత విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## సరూర్‌నగర్ చెరువులో విగ్రహాల నిమజ్జనం



గణపతి విగ్రహాలు నిమజ్జనం చేస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** గణేష్ చవితి ఉత్సవాలు జరుపుకుంటున్న గణనాథుడికి భక్తులు వీడ్కోలు పలుకుతున్నారు. గణపతులకు పూజలు చేసిన భక్తులు సరూర్‌నగర్ చెరువులో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా గణపతిని తీసుకువస్తూ సరూర్‌నగర్ చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. గత 3 రోజులుగా చెరువులో వందలాది విగ్రహాలు నిమజ్జనం చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువువద్ద ముమ్మర ఏర్పాట్లు చేయడంతోపాటు భారీ పోలీసు బందొబస్తును ఏర్పాటు చేసింది.

## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : వేమూరి రాంకోటేశ్వరరావు

**మలక్‌పేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి వేమూరి రాంకోటేశ్వరరావు పేర్కొన్నారు. మలక్‌పేట మున్సిపల్ కాలనీలోని సాయిబాబా ఆలయంవద్ద జరిగిన కార్యక్రమంలో అర్హులైన వారికి ఈ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడి ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా రూ. 5 లక్షల ఉచిత ఆరోగ్య భీమా హెల్త్ కార్డు లభిస్తుందన్నారు. ఆరోగ్య రంగంలో ఇది సరికొత్త అధ్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో చౌకి రవికుమార్, రేవంత్, కనకబోయిన రాజు, చౌకి రాజు, చెగిరెడ్డి, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలవద్ద లక్ష్మారెడ్డి పూజలు



వినాయక మండపాలవద్ద పూజలు నిర్వహిస్తున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**రామంతాపూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాలవద్ద శనివారం ఉప్పల్ బిఆర్ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పలువురు పార్టీ నేతలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలని, ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డిని పలువురు నేతలు సత్కరించారు. నిమజ్జనోత్సవాలకు అన్ని ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పి.శ్రీకాంత్‌గౌడ్, గంధం నాగేశ్వర్‌రావు, మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్‌రావు, తూట్ నరసింహా, శంకర్, రాజు, చాంద్‌పాషా, బోసాని పవన్‌కుమార్, మనీష్, ఆలే రమేష్, సమీర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనగర్‌లో పోగుల సుగుణ పూజలు



సత్యనగర్‌లో పూజలు నిర్వహిస్తున్న సుగుణ దయాకర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ సత్యనగర్ కాలనీలో శనివారం మాజీ కార్పొరేటర్ పోగుల సుగుణ దయాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ప్రజలు ఆనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోగుల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సేనా గణపతిని దర్శించుకున్న కార్పొరేటర్ శాంతిశేఖర్



గణనాదుడికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** నాచారం హెచ్ఎంటీనగర్‌లో స్వామి వివేకానంద సేనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ దర్శించుకున్నారు. అదేవిదంగా మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. మండప నిర్వాహకులు వారిని శాలువాకప్పిఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో శ్రీహరి, సుధ, ఆర్యన్, ఆరాధ్య, సాయినాథ్, గణేష్ గౌడ్, విశాల్ రెడ్డి, వినయ్ రెడ్డి, బబ్లు, శేఖర్, సాయిచరణ్, జావేద్, పవన్, భార్గవ్, సోను, భరత్, ఆశ్విన్, కేశవ్ తధితరులు పాల్గొన్నారు.

## గణనాథులకు మేయర్ పారిజాత పూజలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** బాలాపూర్, బడంగ్‌పేట్, నాదర్‌గుల్, మీర్‌పేట్, జిల్లెలగూడల్లో ప్రతిష్టించిన వినాయకులకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం ఆమె మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో టిపిసిసి మాజీ కార్యదర్శి వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ బండారి మహేందర్, నాయకులు ఎర్ర జైహింద్, బాల్‌నింగని జంగయ్య, టేకుల సుధాకర్‌రెడ్డి, పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, పోరెడ్డి సురేందర్‌రెడ్డి, పలువురు మహిళలు పాల్గొన్నారు. **మాజీ స్పీకర్ మధుసూదనాచారి పూజలు...** బాలాపూర్ గణేషుడిని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఆయనను పూలమాల, శాలువాతో సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## మీర్‌పేట్‌లో ఔట్‌స్కోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు శనివారం ధర్నా నిర్వహించారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ కార్యాలయ ఆవరణలో నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించడానికి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలనీ అదే విధంగా అరకొరగా ఇస్తున్న తమ జీతాలను పెంచాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## బిఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక : ఎమ్మెల్యే



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సత్యంచారి తదితరులు

**వనస్థలిపురం, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** హస్తినపురం డివిజన్ ఈదులకంటి రాంరెడ్డి గార్డెన్స్‌లో డివిజన్ భారాస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి ఆధ్వర్యంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో దాదాపు 200మంది కాంగ్రెస్‌నాయకులు బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసే హరీష్ రెడ్డి, రోహిత్, సురేష్ యాదవ్, మహేష్, శ్రీహరి, శరత్, వేణు, ప్రశాంత్, శ్రీనిధి మాట్లాడుతూ ఎమ్మెల్యే చేసే అభివృద్ధి నచ్చి పార్టీలో చేరామని తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేకఅద్భుతాలు సాధించిందని, మంచినీరు, సాగునీరు, సంక్షేమం, విద్యుత్, వ్యవసాయం, పరిశ్రమలు తదితర రంగాల్లో గొప్ప విజయాలు అందుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జల మధుసూధనరెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్‌నాయక్, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ధర్మకర్త శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ఉదయ్‌రెడ్డి, దేరంగుల కృష్ణ, శివారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 9వ డివిజన్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న దుర్గ దీప్‌లాల్,, విక్రంరెడ్డి, శివపార్వతి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్‌లో హెచ్ఎండిఏ, మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.40 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిలు స్థానికులతో కలిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేటర్లు పెండ్యాల నర్సింహా, కీసర గోవర్ధన్‌రెడ్డి, భీమ్‌రాజ్‌లతో పాటు జిల్లెలగూడ 1వడివిజన్ కార్పొరేటర్ అర్కల భూపాల్‌రెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, కాలనీవాసులు విజయ్‌కుమార్, హన్మంత్ రెడ్డి, విక్కీ సాగర్, రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూజలందుకుంటున్న గణనాధులు



పూజలు నిర్వహిస్తున్న బద్దం సమరసింహారెడ్డి తదితరులు

గణనాధుడికి పూజలు నిర్వహిస్తున్న రజిని సాయిచంద్, రఘుమారెడ్డి



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ, జంగం శ్వేత తదితరులు

**సైదాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** సైదాబాద్ మెయిన్‌రోడ్డుపైఉన్న శ్రద్దాబాద్‌మార్కెట్ గణనాధుడికి సంఘ సేవకులు బద్దం సమరసింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకుని, పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. **ఐఎస్‌సదన్ డివిజన్‌లో...** ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని పలు గణనాధుడి మండపాలను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి సందర్శించి సా ్వమి వారికి ప్రత్యేక్ర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, బిజెపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు. **సైదాబాద్ డివిజన్‌లో...** సైదాబాద్ డివిజన్‌లోని పలు గణనాధుడి మండపాలలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ్‌నగర్‌లో జరిగిన వెయ్యి దీపాల మహోత్సవంలో పాల్గొన్నారు. **సరస్వతినగర్‌లో ...** ఐఎస్ సదన్ డివిజన్ సరస్వతినగర్‌లోని గణనాధుడికి యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. **మాధవనగర్ కాలనీలో...** మాధవనగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడికి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ రజిని సాయిచంద్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డిలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంకోజు కృష్ణమాచారి, ముదుపు రాజిరెడ్డి, గోపాల్ ముదిరాజ్, ఉమామహేశ్వరరావు, అంజిరెడ్డి, శేఖర్‌రెడ్డి, నిషికాంత్‌రెడ్డి, గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రినగర్ ఫేస్ 4 కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న అరవింద్‌రెడ్డి, రవికుమార్‌గుప్త తదితరులు

**వనస్థలిపురం, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ గాయత్రినగర్ ఫేస్ 4 కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్‌గుప్తలు హాజరై పూజలు నిర్వహించి, అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసారు. సుమారుగా 800 మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గౌరిశెట్టి మనోజ్‌కుమార్, రామలింగేశ్వరరావు, యజ్ఞమూర్తి, రవికిరణ్, బి.సుధాకర్, సాదుల వెంకటేష్, ఆర్.రామకృష్ణగౌడ్, ఆర్.నిర్మల, బి.స్వాతి, టి. ఉష, లక్కరాజు అర్జున్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.